
# విశాల హృదయాలు

కాకాని కమల



అర్ధరాత్రి దాటుతోంది.

పన్నెండేళ్ల శిరీషకి నిద్ర పట్టటం లేదు.

మెదడంతా పిచ్చి పిచ్చి ఆలోచనలు.

తన గదిలో చీకటిలో ఒంటరిగా అశాంతిగా మంచంలో కదులుతోంది.

ఎంత మరిచిపోదామన్నా ఇరుగుపొరుగు అమ్మలక్కలు సూటిపోటిమాటలు మనసులో ముల్లులా పొడుస్తున్నాయి.

"ఏంటి శిరీ! అస్తమానం మీ ఇంటికెవరో ఒకాయన వస్తాడు కారులో. ఆయన నీకేమవుతాడు?"

"శిరీషా. నీ చిన్నప్పుడే మీ నాన్నగారు చనిపోయారన్నావు కదా? కానీ మరి మీ అమ్మగారు బొట్టుపెట్టుకొంటుందేమిటి? ఈ కాలంలో ఉద్యోగం చేసే ఆడవాళ్లు చాలామంది పెట్టుకుంటున్నారనుకో. కానీ తరచూ ఎవరో ఒకాయన మీ అమ్మ రెస్టారెంట్సులో కనిపిస్తుంది. ఎవరాయన?"

"శిరీ! మొన్న మీ అమ్మ ఎవర్తోనో సినిమా హాలులో కనిపించింది. మరి నువ్వు రాలేదేం?"

"మీ అమ్మ అస్తమానం ఎవరితోనో కార్లో కనిపిస్తుంది. ఎవరే ఆయన?"

"చిన్నతనంలోనే మొగుడ్ని మింగేశావని, నీది నష్టజాతకం అని ఇప్పటికి మీ అత్త శాపనార్థాలు పెడుతోంది. అది చాలదన్నట్లు ఈ వ్యవహారం ఏమిటో అరుణ? మీ ఆయన పోయాక ఆ అతని ఉద్యోగం నీకు రావటానికి ఆ చంద్రకాంత్ నీకు సహాయం చేస్తే చేశాడేమో. అంతమాత్రాన అతనితో పగలు రాత్రి అనకుండా ఆ తిరగటం ఏమిటి? సినిమాహాల్సులోనూ రెస్టారెంట్స్‌లోనూ ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా మీ ఇద్దరు కల్సి తిరుగుతున్నారని మా ఊళ్లో సయితం అంతా చెప్పుకుంటున్నారు. రేపు నీ కూతురు శిరీష భవిష్యత్తు ఏమిటో కాస్త ఆలోచించు. విషయం బయటికి పొక్కితే శిరీషని ఎవరు పెళ్ళిచేసుకుందుకు ముందుకు వస్తారు?" అంటూ అమ్మమ్మ ఊరినుంచి వచ్చినప్పుడల్లా అమ్మని తిడుతుంది కదూ?

మంచంలో పడుకొని చీకట్లోకి చూస్తున్న శిరీష మనసు అసహనంగా మూల్గింది.


అశాంతితో మనసు గజిబిజి అవుతుంటే అటు ఇటు పొర్లింది తల్లి గురించి తరచూ ఇరుగు పొరుగు అమ్మలక్కలుంచి, స్నేహితుల నుంచి ఇలాంటి మాటలు వినిపిస్తున్నాయి శిరీషకి. ఆమె చిన్న మనసు గాయపడుతుంది. ఇక అమ్మమ్మ అయితే ఊరి నుంచి వచ్చినప్పుడల్లా తల్లిని తిడుతుంది. ఇద్దరికి గొడవ జరగాల్సిందే ఈ విషయంలో.

శిరీషకి తండ్రిని గురించిన జ్ఞాపకాలు ఎక్కువగా లేవు.

శిరీషకి సంవత్సరంన్నర వయసప్పుడు తండ్రి కృష్ణమూర్తి స్కూటర్ ఆక్సిడెంటులో మరణించాడు. ఆయన ప్రభుత్వ ఉద్యోగి. ఆయన ఉద్యోగం ఆయన భార్య అరుణకి అంటే శిరీష తల్లికి ఇచ్చారు. ఈ విషయంలో అరుణకి ఉద్యోగం రాకుండా అరుణ అత్తింటివారు ముఖ్యంగా మరిది చాలా రాద్ధాంతం చేశాడు. అన్నగారి ఉద్యోగం తనకి రావటం కోసం పైరవీలు చేశాడు. కానీ కృష్ణమూర్తి ప్రాణస్నేహితుడు చంద్రకాంత్ అరుణకి చాలా సహాయం చేసి భర్త ఉద్యోగం న్యాయ సమ్మతంగా ఆమెకి వచ్చేలాగ చేశాడు. చంద్రకాంత్ ఆ ప్రభుత్వ ఆఫీసు ఉద్యోగి కాదు. పెద్ద బిజినెస్ మాగ్నెట్. అప్పట్నుంచే చంద్రకాంత్‌కి అరుణకి మధ్య స్నేహ సంబంధాలు బలపడ్డాయి. తన తండ్రి మరణించాక ఎలాంటి మార్పులు వచ్చాయో చిన్నారి శిరీషకి తెలియదు. కారణం అప్పుడు శిరీష వయసు 18 నెలలు. అంటే సంవత్సరంన్నర మాత్రమే.

కానీ ఇప్పుడు శిరీషకి పదమూడేళ్ళు. పదవ తరగతి లోకి వచ్చింది.

# నటశిరోమణి శివాజీ గణేశన్ మృతి



తమిళంలోనేకాకుండా, తెలుగులో కూడా పలు చిత్రాలు నటించి మహానటుడిగా పేరుపొందిన శివాజీ గణేశన్ శనివారం జూలై 21 రాత్రి తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా ఆయన హృద్రోగంతో బాధపడుతున్నారు. 1928 అక్టోబర్ 1న తమిళనాడులోని విల్లుపురంలో జన్మించిన శివాజీ గణేశన్ అసలుపేరు చిన్నయ్యపిళ్ళై గణేశన్. ఆయన నటించిన నాటకంలోని 'శివాజీ' పాత్రే ఆయన పేరును శివాజీ గణేశన్‌గా మార్చింది. 1952లో 'పరాశక్తి' తమిళ చిత్రంలో మొదటిసారిగా నటించారు. ఆ తరువాత ఆయన వెనుతిరిగి చూసుకోవలసిన అవసరం రాలేదు. శివాజీ గణేశన్‌ని ఆయన అభిమానులంతా 'నడిగర్ తిలకం' అని ప్రేమతో పిలుస్తుంటారు.

శివాజీ గణేశన్ కొన్నేళ్ళు డి.ఎం.కే‌లో ఉన్నారు. కొన్ని విబేధాల కారణంగా క్రమంగా పార్టీకి దూరం అయ్యారు. తరువాత కొంతకాలం కాంగ్రెస్‌లో ఉన్న శివాజీ చివర్లో జనతాదళ్‌కు మద్దతిచ్చారు. 1982 నుంచి 1988 వరకు ఆ పార్టీ మద్దతుతో రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. కానీ ఎంజీఆర్, ఎన్‌టీఆర్‌ల స్థాయిలో రాజకీయాలలో ఆయన రాణించలేకపోయారు.

శివాజీ గణేశన్ 300 చిత్రాలకు పైగా నటించారు. తమిళ సినీ పరిశ్రమను శాసించినవారిలో ఒకరుగా శివాజీ గణేశన్‌ని చెప్పుకొనవచ్చు. ఆయన చిత్రాలలో 225పైగా తమిళం, ఇంకా పలు తెలుగు, కన్నడ సినిమాలు కూడా ఉన్నాయి. ఒక హిందీ సినిమాలో కూడా ఆయన మీనాకుమారితో కలసి నటించారు. శివాజీ గణేశన్ తమిళనాడులో అసంఖ్యాక ప్రేక్షకులను తన నటనాశైలితో ఆకట్టుకున్నారు. శివాజీ గణేశన్ ఈజిప్టులోని కెయిరోలో జరిగిన ఆఫ్రో ఏషియన్ సినీ ఉత్సవంలో ఉత్తమనటుడి అవార్డును అందుకున్నారు. ఆ తరువాత పద్మశ్రీ, పద్మభూషణ్, ఫ్రాన్స్ ప్రభుత్వంచే షెవాలియర్ అవార్డు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులను కూడా ఆయన అందుకున్నారు. జాతీయ పురస్కారం అందుకోలేకపోయాననే బాధ శివాజీ మనస్సులో అలాగే నిలిచిపోయింది. ఆయన వయస్సు 72సం.లు. శివాజీ గణేశన్‌కు భార్యా, ఇద్దరు కూమారులు, కుమార్తెలు. తమిళ సినీ హీరో ప్రభు ఆయన కుమారులలో ఒకరు. శివాజీ గణేశన్ మనుమరాలిని ముఖ్యమంత్రి జయలలితకు ఒకప్పటి దత్తపుత్రుడైన వి.యన్. సుధాకరన్‌కు ఇచ్చి వివాహం జరిపించారు.

తమిళ సినీ పరిశ్రమకు ఆయన మరణం తీరని లోటుగా పలువురు సినీప్రముఖులు పేర్కొన్నారు. పలువురు ప్రముఖ తమిళ, తెలుగు సినీ నటులు, రాజకీయనాయకులు ఆయన కుటుంబసభ్యులకు తమ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసారు. వేలాది అభిమానులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తమ ప్రియతమ నటుడైన శివాజీ గణేశన్‌ను చివరిసారిగా దర్శించడానికి తరలివచ్చారు. ఆయన నటనను, మంచితనాన్ని పలువురు తమిళసినీ ప్రముఖులు కొనియాడారు. టి. సుబ్బిరామిరెడ్డి యావద్దేశం గర్వించదగని నటుడిగా కొనియాడారు.

సినీనటి, తమిళనాడు ముఖ్యమంత్రి కుమారి జయలలిత శివాజీ గణేశన్ భౌతికకాయానికి నివాళులర్పించారు. శివాజీ వల్లే తమిళ చిత్రాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఆమె శివాజీ గణేశన్‌ను ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి శివాజీ భౌతికకాయానికి విలపిస్తూ నివాళులర్పించారు. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించినవారిలో తెలుగు సినీప్రముఖులు అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణంరాజు, భానుమతి రామకృష్ణ, విజయశాంతి, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. శివాజీ మృతిపట్ల ప్రధాని వాజ్‌పేయ్, కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్, పలువురు ముఖ్యమంత్రులు తమ సంతాపం ప్రకటించారు.

**(ఒ.వి)**

---

ఆమెకి లోకజ్ఞానం వస్తున్నకొద్దీ అర్థం అయిన విషయం ఏమి టంటే, తన అసలు తండ్రి చనిపోయినట్లు, తను 'అంకుల్' అంటూ ఆత్మీయంగా పిలిచే చంద్రకాంత్‌తో తల్లికి ప్రగాఢ అనుబంధం వున్నట్లు అర్థం అయ్యింది.

ఇరుగుపొరుగుల సూటిపోటి మాటలు, వ్యంగ్యోక్తులు విని ఒకసారి నేరుగా తల్లినే అడుగుదామనుకుంది. కానీ అనుకోకుండా తల్లి 'డైరి' చదవడం జరిగింది. ఇతరుల డైరీలు చదవటం సభ్యత కాదని తెలిసినా, అసలు తన తల్లి అంతరంగం గురించి తెలుసుకోవాలన్న ఆరాటంలో ఆవిడ డైరీను చదివింది. ఇప్పుడిప్పుడే లోకజ్ఞానం తెలుస్తున్న వయసు కావటంతో కుతూహలం ఆపుకోలేకపోయింది.

కానీ ఆ డైరీ చదివాక శిరీషకి తల్లి గురించి ఏర్పడిన అపోహలు, సందేహాలు అన్ని తొలగి పోయాయి. అమె అంటే గౌరవం ఏర్పడింది.

తన తల్లికి చంద్రకాంత్ అంటే అనురక్తి ఉంది. ఆయన ఆవిడ్ని కోరుకుంటున్నాడు. ఆయన ఏ కారణం చేతనో నలభైఏళ్ళు వున్నా పెళ్ళి చేసుకోలేదు. ఇప్పుడు అరుణని చేసుకోవాలని మనసారా ఇష్టపడుతున్నాడు.

కాని అరుణ వెనకడుగు వేస్తోంది. కారణం రెండో పెళ్ళి గనక ఆవిడ చేసుకుంటే కూతురి భవిష్యత్తు అంటే శిరీష భవిష్యత్తు దెబ్బ తింటుందేమో అని ఆవిడ సందేహపడుతోంది. శిరీషకి పెళ్ళి కాదేమో అన్నదే ఆవిడ చింత. అందుకని శిరీషని బాగా చదివించి, పెళ్ళిచేసి అత్తారింటికి పంపాక, చంద్రకాంత్‌ని పెళ్ళి చేసుకోవాలని ఆవిడ ఆలోచన.


కానీ అప్పటికి మనం ఇద్దరం ముసలివాళ్ళం అయిపోతాం అంటున్నాడట చంద్రకాంత్.

ఈ కారణంగా తన తల్లి అరుణ ఎటూ నిర్ణయించుకోలేకపోతోందని అర్థం అయ్యింది శిరీషకి ఆ డైరి చదివాక.

కానీ -

సంప్రదాయానికి భయపడి సమాజం చేత వ్రేలెత్తి చూపబడటం మాత్రం ఏం సమంజసం?

చిన్న వయసులోనే భర్త మరణంతో విషాదం



## పడగొట్టాలి

కథలు రాయటం వేరు... కథలు చెప్పడం వేరు. గొప్పగా కథలు రాసేవాళ్ళు చప్పగా చెప్పి... చెత్తకథ చెప్పావయ్యా అనిపించుకుంటారు. ఇదో వర్గం అయితే మరో వర్గం రచయితలున్నారు.

'కథ'లో విషయం ఉన్నా లేకపోయినా అద్భుతంగా చెప్పి నిర్మాతని పడగొట్టేస్తారు. ఆ కోవలోకి వచ్చిన రచయితల్లో స్వర్గీయ రాజశ్రీ ఒకడు.

ఇప్పటి తరం రచయితల్లో పరుచూరి గోపాలకృష్ణ ఒకడు. చెప్పవలసిన పాయింట్స్ పట్టుకొని.... దాన్నే అటు తిప్పి, ఇటు తిప్పి నిర్మాతని పడగొడతాడు. అదే పరుచూరి గోపాలకృష్ణ ప్రత్యేకత!

క్రమ్మిన ఆవిడ మనసు, తోడుకోసం ఆసించే ఆవిడ వయసు శిరీషకి బాగానే అర్థం అయ్యాయి.

చంద్రకాంత్ జ్ఞాపకం వచ్చాడు. "అమ్మా శిరీ" అంటూ ఎంతో లాలనగా ప్రేమని పంచే ఆయన మమకారం జ్ఞాపకం వచ్చింది. తండ్రి అంటే ఏమిటో ఆ ప్రేమ ఎలా వుంటుందో శిరీషకి తెలియదు. కానీ అతని లేని లోటు ఆ పితృ మమకారాన్ని ఎన్నోసార్లు అంకుల్ చంద్రకాంత్‌లో చూసుకుంది శిరీష. అదంతా జ్ఞాపకం వస్తే కళ్ళు చెమరుస్తాయి. అమ్మ అన్న మాటే ఏమిటి? తనకి మాత్రం అంకుల్ అంటే ప్రేమ లేదా? బోల్డంత వుంది. ఆయనకి పెళ్ళి సంసారం లేదు. బిజినెస్‌కే తాళి కట్టాను అని నవ్వుతూ ఉంటాడు. అలాంటి ఆయన, అండలేనే అమ్మని పెళ్ళి చేసుకుంటే తప్పు ఏమిటి? తన భవిష్యత్తు గురించి అమ్మ ఆందోళన పడేదీ? నో... కాలం ఎంతో మారింది కదూ?" ఉద్విగ్నంగా శిరీష మంచంలో లేచి కూర్చుంది.

గదిలో లైటు వేసి తన పుస్తకాల బల్ల ముందు కూర్చొని నోట్‌బుక్‌లోని కాగితం మీద ఇలా రాసింది.

ప్రియమైన అంకుల్ చంద్రకాంత్‌గారికి, ఇకనుంచి మిమ్మల్ని "డాడీ" అని పిలవాలని నా కోరిక. నాకు తండ్రి ఆలనా పాలనా అంటే ఏమిటో తెలియదు. అది మీనుంచి ఇప్పటికే చవిచూశాను. శాశ్వతంగా మీనుంచి ఆ ప్రేమని కోరుకుంటున్నాను.

ఒక తండ్రి లేని ఆడపిల్లకి, ఆమె తల్లి గురించి అపవాదాలుపడిన ఆడపిల్లకి, పెళ్ళి కాదేమో మంచి భవిష్యత్తు లేదేమో అని భయపడాలి.

కానీ మీలాంటి సమర్థుడు, ఆదర్శవంతుడు అయిన తండ్రి వున్న ఆడపిల్లకి పెళ్ళి కాదేమో, మంచి భవిష్యత్తు లేదేమో అన్న భయం అక్కర్లేదే అని నా అభిప్రాయం. భార్యాబిడ్డల్ని ప్రేమించే మీలాంటి విశాల భావాలు గల తండ్రి వున్న ఆడపిల్లకి భవిష్యత్తును గురించిన దిగులెందుకు డాడీ?

ఇంకొకమాట-

నాకు ఊహ తెలిసేనాటికే తండ్రి ప్రేమకి దూరం అయ్యాను. నాకు మా నాన్న ప్రేమా అండదండ కావాలి. నా యోగక్షేమం గురించి పరితపించే తల్లితోపాటు నాకు తండ్రీ కావాలని నా ఆరాటం. నాకోసం పరితపించే తల్లితండ్రి వుండగా నాకు భవిష్యత్తు గురించి నా జీవితం గురించి దిగులెందుకు? మీలాంటి విద్యావంతులు విశాలహృదయాలు లోకంలో ఇంకా ఎందరో వుండేవుంటారు.

నేను ఏదో ఆవేశంలో తెలిసితెలియనితనంతో ఈ ఉత్తరం రాస్తున్నాను అనుకుంటున్నారు కదూ? కాదు. చాలా రోజులు ఆలోచించి తపనపడి రాస్తున్న ఉత్తరం ఇది. మీ అందరి దృష్టిలో నేను చిన్నపిల్లని కావచ్చు. కానీ మరీ చిన్న పిల్లని కాదు. నగరంలో పేరుమోసిన పెద్ద కాన్వెంటులో పదవ తరగతి చదువుతున్నాను. స్పెషల్ ఇంగ్లీష్ నా ఫస్ట్ లాంగ్వేజ్. నాకు తోబుట్టువులు లేని కారణాన తోచక చిన్నతనం నుంచి బుక్ రీడింగ్ అలవరచుకున్నాను. ఈ వయసుకే ఎన్నో ఇంగ్లీషు నావెల్సు చదివాను. కాబట్టి నాకు అంతో ఇంతో లోకజ్ఞానం లేకపోలేదు. అన్నీ ఆలోచించి పరిస్థితుల పట్ల అవగాహనతో రాస్తున్న ఉత్తరం ఇది.

వచ్చే నెలలో నా పుట్టినరోజు పండుగ ఉంది. ప్రతి సంవత్సరం పుట్టిన రోజుకి మీరు నేను అడగకుండానే నాకు ఒక మంచి బహుమతి ఇస్తున్నారు. కానీ ఈసారి నా పుట్టిన రోజుకి నాకుగా నేను మిమ్మల్ని బహుమతి అడుగుతున్నాను. అది ఏమిటో తెలుసా? మీరు నా డాడీగా నా స్నేహితుల మధ్య నా పుట్టినరోజు జరిపించాలి. వచ్చే నెలలో నా పుట్టిన రోజు నా డాడీ మమ్మీల సమక్షంలో జరుపుకోవాలి. నా కోరిక తీరుస్తారు కదూ - మీ కూతురు కావాలని ఆశపడే 'శిరీష'.

ఆ ఉత్తరాన్ని మడిచి, చిన్న కవర్‌లో పెట్టి అతికించి పుస్తకాల సంచిలో పెట్టుకుంది.

"రేపు స్కూలుకి వెళ్ళేముందు అంకుల్ ఇంటికి వెళ్ళి ఈ ఉత్తరం ఇచ్చి, అట్నుంచి స్కూలుకి వెళ్ళాలి." అనుకుంటూ గదిలో లైటు ఆర్పి తిరిగి మంచంలో వచ్చి పడుకుంది.

అంతవరకు అలజడిగా అశాంతిపడ్డ ఆ లేత మనసుకి ఏదో ప్రశాంతత చిక్కినట్లు గొప్ప సంతృప్తిగ అనిపించింది.

ప్రశాంతతతో కొద్ది క్షణాల్లోనే గాఢ సుషుప్తిలోకి జారిపోయింది.

❀

## 'రాజు'గారి కోటలు

ఎవరయినా మహారాజా వారికి ఒకటే కోట ఉంటుంది. కానీ ఈ రాజా వారికి వందల కోటలున్నాయి. వీటి నిర్మాణం కోసం వందలకోట్లు ఇప్పటివరకూ ఖర్చు చేయడం జరిగింది. మనిషి సాదా సీదాగా ఉంటాడు. ఇంత డబ్బు ఎక్కడ్నించి వచ్చింది అనుకొంటున్నారా? అదేనండీ.... తెలుగు సినిమాలలో రాజమందిరాలు, కోటలు, కోటీశ్వరుల బంగళాలు, సింహాసనాలు, సింహబలుడు చిత్రంలో సెట్టింగులూ, ఇలాంటివెన్నింటినో కళాత్మకంగా నిర్మించిన కళాదర్శకుడు భాస్కరరాజు. రామోజీ ఫిలిమ్ సిటీలో మనకు కనిపిస్తున్న కళారూపాలన్నీ భాస్కరరాజుగారి కళా సృష్టే!

